కవర్ స్టోరీ



# గురి మిస్సవ్వొద్దు గురూ!

అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా... అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు.

దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పలు చేస్తుంటాం. అవి తప్ప కాదన్న విషయమే గ్రహించం కాబట్టి... సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది.

... కె.సహస్ర